తెలంగాణ ప్రాంతీయ సమితి మొదటి అధ్యక్షుడు ఎవరు?

గ్రూప్స్ ప్రత్యేకం

తెలంగాణ ఉద్యమ చరిత్ర

1. **1969, జూలై 25న తెలంగాణ భవిష్యత్తుపై జనవాక్యసేకరణ నిర్వహించాలని లోక్‌సభలో ప్రైవేట్ బిల్లును ప్రతిపాదించిన ఎంపీ ఎవరు?**
ఎ) ఎం చెన్నారెడ్డి బి) నారాయణ రెడ్డి
సి) కేసీ రెడ్డి
డి) బూర్గుల రామకృష్ణారావు **జవాబు : ఎ**

వివరణ :
- 1968, డిసెంబర్ 30న కొత్తగూడెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రవేశోత్సవ సభలో శాసనసభ మండలి అధ్యక్షుడు పిడతల రంగారెడ్డి, తెలంగాణ ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు జే చొక్కారావు పాల్గొన్నారు. వీరి రాకతో తెలంగాణ హక్కుల రక్షణ సమితి పెద్ద ఎత్తున ఊరేగింపు ప్రదర్శనలు చేసి ప్రత్యేక తెలంగాణ నినాదాలిచ్చింది. 1969 ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ నినాదం ఇవ్వడం ఇదే తొలిసారి
- తెలంగాణ హక్కుల రక్షణ సమితి ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షుడు కొండలరావు తెలంగాణ వారికోసం రిజర్వ్ చేసిన ఉద్యోగాల్లో నియామకాలకు విరుద్ధంగా నాన్ ముల్కీలను నియమించాడు. వారిని తొలగించి తెలంగాణ వారిని నియమించాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు
- ఈ సందర్భంలో చొక్కారావు తన ప్రసంగంలో 12 ఏళ్ల నుంచి తెలంగాణ రక్షణలనే సాధించుకోలేని మీరు ప్రత్యేక తెలంగాణను ఎట్లు సాధించుకోగలరని ఆందోళనకారులకు సవాలు విసిరారు. ఈ మాటలు తెలంగాణ వాదులను రెచ్చగొట్టాయి.

2. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. 1964-65లో హైదరాబాద్ 'హెచ్ఎన్ జీవో' ను టీఎన్‌జీవోగా మదన్‌మోహన్ మార్చారు
2. టీఎన్‌జీవో మొదటి అధ్యక్షుడు ఎస్ఎల్ఎన్ చారి.
ఎ) 1 బి) 2
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరికాదు
జవాబు : డి

వివరణ : తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీవోయూ) - (1964-65)లో కేఆర్ ఆమోస్ హైదరాబాద్ ఎన్‌జీవో
- యూనియన్‌ను తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌గా మార్చాడు
- టీఎన్‌జీవో యూనియన్ - వ్యవస్థాపక అధ్యక్షుడు : కేఆర్ ఆమోస్ (1969 వరకు కొనసాగాడు)
- అసోసియేట్ ప్రెసిడెంట్ + ఎస్ఎల్ఎన్ చారి : (డిప్యూటీ తహసీల్దార్)
- 1968 నాటికి అనధికార లెక్కల ప్రకారం దాదాపు 22వేల మంది స్థానికేతరులు తెలంగాణలో ఉద్యోగం పొందారని కేఆర్ ఆమోస్ పేర్కొన్నారు.

3. **రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో పాల్గొన్న 9 సంవత్సరాల అమ్మాయి పేరు?**
ఎ. అనూరాధ బి. అనూష
సి. రమ్య డి. సుమలత
జవాబు: ఎ

వివరణ : రవీంద్రనాథ్ తొలిరోజు దీక్షలో కవిరాజ మూర్తి, అనురాధ అనే 9 సంవత్సరాల అమ్మాయి పాల్గొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా తెలంగాణ రక్షణల ఉద్యమ సమితి అధ్యక్షుడు టీ పురుషోత్తమరావు, ప్రధాన కార్యదర్శి సంగంరెడ్డి, ఖమ్మం పట్టణ శాసనసభ్యుడు రజబ్ అలీ, వరంగల్ మున్సిపల్ కౌన్సిలర్ భగవాన్ దాస్ (సీపీఐ), ఇతర నాయకులు దీక్షలో పాల్గొన్నారు

4. **కొలిశెట్టి రామదాసు గురించి కింది వాటిలో సరికానిది?**
ఎ) ఖమ్మం జిల్లా ఇల్లందు గేటు కారేపల్లికి చెందినవాడు
బి) 1968లో ఇల్లందులో 20 మంది యువకులతో తెలంగాణ ప్రాంతీయ సమితిని ఏర్పాటు చేశాడు
సి) తెలంగాణ ప్రాంతీయ సమితి మొదటి అధ్యక్షుడు ముత్యం వెంకన్న
డి) తెలంగాణ ప్రాంతీయ సమితి ఆధ్వర్యంలో కొలిశెట్టి రామదాసు దొంగ ముల్కీ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగం పొందిన ఆంధ్ర ప్రాంతీయ లెక్కలు తీశాడు
జవాబు : సి

వివరణ : కొలిశెట్టి రామదాసు కృషి
- కొలిశెట్టి రామదాసు ఖమ్మం జిల్లా ఇల్లందు దగ్గరి గేటుకారేపల్లికి చెందినవాడు
- 1969లో ఇల్లందులో 20 మంది యువకులతో కలిసి రామదాసు తెలంగాణ ప్రాంతీయ సమితిని ఏర్పాటు చేశారు
- తెలంగాణ ప్రాంతీయ సమితి
- అధ్యక్షుడు - కొలిశెట్టి రామదాసు
- ప్రధాన కార్యదర్శి - ముత్యం వెంకన్న
- తెలంగాణ ప్రాంతీయ సమితి వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగ ముల్కీ సర్టిఫికేట్స్ ద్వారా ఉద్యోగం పొందిన ఆంధ్రాప్రాంతీయుల లెక్కలు తీసింది
- ఈ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ధర్నాలు, నిరాహారదీక్షలు నిర్వహించారు
- పరిస్థితులను గమనించిన రామదాసు ప్రత్యేక తెలంగాణను సాధిస్తేనే తమ ఉద్యోగాలు, నిధులు దక్కుతాయని భావించారు

5. **1969, జనవరి 3న ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ అటానమస్ బాడీ అయినందున ఇది పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ యాక్ట్ పరిధిలోకి రాదని ఏ హైకోర్టు న్యాయమూర్తి తీర్పునిచ్చారు?**
ఎ) ఆవుల సాంబశివరావు
బి) కుప్పు స్వామి
సి) పింగళి జగన్మోహన్ రెడ్డి
డి) చిన్నప రెడ్డి **జవాబు : బి**

వివరణ :
- కార్పొరేషన్స్‌లోనూ, స్వయం ప్రతిపత్తి గల సంస్థల్లో స్థానిక రిజర్వేషన్లు వర్తించవని, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డ్ అటానమస్ బాడీ అయినందున ఈ సంస్థ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ పరిధిలోకి రాదని 1969, జనవరి 3న హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ కుప్పుస్వామి స్థానికేతరులకు అనుకూలంగా తీర్పునిచ్చాడు
- ఈ తీర్పునకు వ్యతిరేకంగా కార్మిక సంఘ కార్యదర్శి పీవీ గిరి నేతృత్వంలో కార్మికులు ఉద్యమం చేశారు

6. **1969 ఉద్యమంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించి కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**

1. సీపీఎం పార్టీ - విశాలాంధ్రలో ప్రజారాజ్యం అనే నినాదం ఇచ్చింది
2. సీపీఐ పార్టీ - ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా నిలిచింది
3. జనసంఘ్ పార్టీ - ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించింది
4. స్వతంత్ర పార్టీ - ప్రత్యేక తెలంగాణకు సంపూర్ణ మద్దతు ఇచ్చింది
ఎ) 1, 2 బి) 2, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
జవాబు : సి

వివరణ :
సీపీఎం
- ప్రత్యేక తెలంగాణను వ్యతిరేకించింది, విశాలాంధ్రలో ప్రజారాజ్యం నినాదాన్ని ఇచ్చింది.
- కానీ, తెలంగాణ రక్షణలు సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేసింది

సీపీఐ
- సమైక్య రాష్ట్రాన్నే కోరుకుంది. కానీ తెలంగాణ రక్షణలు అమలు చేయాలని డిమాండ్ చేసింది
- ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని కమ్యూనిస్ట్ పార్టీ, దాని అనుబంధ సంస్థలు ఏఐటీయూసీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌లు సమ్మె చేశాయి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ పార్టీకి చెందిన రాజబహదూర్ గౌర్ హైదరాబాద్‌లో, దాసరి నాగభూషణం విజయవాడలో నిరాహారదీక్ష చేశారు
- మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ ప్రాంతీయ సంఘానికి చట్టబద్ధత కోసం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోసం తమ పార్టీ డిమాండ్ చేయాలని సీపీఐ పార్టీ అంతర్గత సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టాడు

జనసంఘ్ పార్టీ
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించింది
- కానీ జనసంఘ్ పార్టీ హైదరాబాద్‌నగర్ కార్యదర్శి ఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ప్రారంభించాడు

7. **1969, జనవరి 19న జరిగిన సమావేశంలో నిర్ణయాలకు సంబంధించి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 36 గురించి కింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి.**
1. ఈ జీవో 1969, జనవరి 21న చేశారు
2. దీని ప్రకారం 1969, మార్చి 28లోపు తెలంగాణలోని స్థానికేతరులు అందరు వెనక్కి పంపించబడతారు
3. ఈ జీవో పైన 1969, జనవరి 31న ఇద్దరు మహిళలు కోర్టులో కేసు వేశారు
4. 1969, ఫిబ్రవరి 3న ఈ జీవో చెల్లదని హైకోర్టు సింగిల్ జడ్జి చిన్నపరెడ్డి తీర్పునిచ్చారు
ఎ) 1, 2 బి) 2, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
జవాబు : సి

వివరణ :
- అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి ప్రభుత్వం 1969, జనవరి 21 జీవో నం. 36ను జారీ చేసింది
- ఈ జీవో నం. 36 ప్రకారం 1969, ఫిబ్రవరి 28లోపు తెలంగాణలోని స్థానికేతరులు అందరిని వెనక్కు పంపుతామని స్పష్టంగా పేర్కొన్నారు.
- ఈ జీవో నం. 36 పై ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎంటీ రాజు సంతకం చేసి అన్ని ప్రభుత్వ శాఖాధిపతులకు కాపీలను పంపించారు
- జీవో నం 36లోని ఆదేశాలను అమలుపరిచే బాధ్యతను రెవెన్యూబోర్డ్ సభ్యులైన ఐజే నాయుడు (ఐఏఎస్), ఆర్ విఠల్‌రావు (ఐఏఎస్) పర్యవేక్షిస్తారు
- ఈ ఆదేశాలు సక్రమంగా అమలయ్యేలా చూసే బాధ్యత వీరిదే
- వీరి అధికార పరిధి కింది విధంగా ఉంటుంది
- ఐజే నాయుడు : సచివాలయం, స్థానిక సంస్థలతో సహా హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని అన్ని కార్యాలయాలు
- ఆర్ విఠల్ రావు : తెలంగాణ జిల్లాల్లోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాలు హైదరాబాద్ సికింద్రాబాద్ మినహాయించి
- జీవో 36 జారీ అయిన మరుక్షణం మాజీ ముఖ్యమంత్రి
- దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ ఉద్యోగులను తరలించడం అంటే, కూరగాయలు మూటలను పార్సిల్ చేసినంత సులువు కాదని జీవో నం 36ను బహిరంగంగా వ్యతిరేకించాడు
- జీవో నం 36పై కోర్టులో కేసు : ఈ జీవోను సవాలు చేస్తూ కొందరు ఆంధ్రా ఉద్యోగులు 1969, జనవరిలో హైకోర్టులో రిట్ దాఖలు చేశారు.
- అదేవిధంగా 1969, జనవరి 31న తెలంగాణకు చెందిన ఐదుగురు మహిళా ఉద్యోగినులు తమ భర్తలు ఆంధ్రావారిని ఈ జీవో అమలు చేస్తే తమ కుటుంబాలు దెబ్బతింటాయని హైకోర్టులో రిట్ దాఖలు చేశారు
- 1969, ఫిబ్రవరి 3న హైకోర్టు సింగిల్ జడ్జి జస్టిస్ చిన్నపరెడ్డి ముల్కీ రూల్స్ చెల్లవు అని జీవో నం 36ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

8. **ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోవడం జరుగుతుంది. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలు అని ఎవరు ప్రసంగించారు.**
ఎ. మర్రి చెన్నారెడ్డి
బి. బెజవాడ రాజగోపాల్ రెడ్డి
సి. కేవీ రంగారెడ్డి
డి. పైఎవరూ కాదు
జవాబు : సి

వివరణ : మే 1న చార్మినార్ వద్ద కేవీ రంగారెడ్డి చారిత్రాత్మకమైన ప్రసంగం 1969, మే 1న చార్మినార్ దగ్గర న్యాయవాద భవనంపై నుంచి కేవీ రంగారెడ్డి ప్రసంగిస్తూ ఎన్నో కష్టాలను అనుభవించిన తరువాత నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు. భూలోక స్వర్గాన్ని సృష్టిస్తామని ఆంధ్ర నాయకులు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెట్టారు.
- ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే గానీ తెలంగాణ ప్రజలకు విముక్తి లేదు. ఇది ఇలా జరగనంత వరకు వారు కేంద్ర నాయకత్వానికి బానిసలుగా ఉన్న ఆంధ్రులకు బానిసలుగా ఉండిపోతారు. బానిసలుగా జీవించడం కంటే మరణమే మేలు అని కేవీ రంగారెడ్డి ప్రసంగించారు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

సీసీఐఎల్‌లో...

తాండూరులోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సీసీఐఎల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** ఆఫీసర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 22
- **వెబ్‌సైట్:** www.cciltd.in

ఎన్ఎల్‌యూలో...

నాగపూర్‌లోని నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్ఎల్‌యూ)లో కింది పోస్టులు భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** డిప్యూటీ లైబ్రేరియన్, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** https://www.nlunagpur.ac.in

ఇంజినీర్స్ ఇండియాలో...

ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్‌లో కింది ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, మేనేజర్, ఆఫీసర్
- **విభాగాలు:** ప్లానింగ్ అండ్ షెడ్యూలింగ్, ఫైర్ అండ్ సేఫ్టీ, రాజభాష
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 27
- **వెబ్‌సైట్:** http://www.engineersindia.com

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్-డి, హైకోర్ట్ : జనరల్ నాలెడ్జ్, ఎస్.ఎస్.సీ సోషల్ మొడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పోటీ పరీక్షల ప్రత్యేకం

కరెంట్ అఫైర్స్

భారత నావికాదళ అధిపతుల సమావేశం ఎక్కడ జరిగింది?

1. **ఆసియాలో అతిపెద్ద ద్వైవార్షిక ఎయిర్ షో ఏరో ఇండియా 2025 15వ ఎడిషన్‌ను బెంగళూరులో ప్రారంభించిన కేంద్ర మంత్రి?**
1) రంజిత్ సింగ్
2) అశ్విని వైష్ణవ్
3) జ్యోతిరాదిత్య సింధియా
4) అనురాగ్ ఠాకూర్

2. **ఏరో ఇండియా 2025లో భారత వైమానిక దళ చీఫ్ ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కలిసి లైట్ కంబాట్ విమానం ట్రైనర్ వెర్షన్ నడిపారు. వారు ప్రయాణించిన విమానం ఏది?**
1) తేజస్
2) ఈఎంబీ 314 సూపర్ టుకానో
3) జేఎల్-9 4) ఆల్ఫా జెట్

3. **ఇటీవల మరణించిన నమీబియా మాజీ అధ్యక్షుడు ఎవరు?**
1) ఉటోని నుజోమా
2) సామ్ నుజోమా
3) నంగోలో ఎంబుంబా
4) హికిపో హముటెన్య

4. **భారత నావికాదళ అధిపతుల సమావేశం ఎక్కడ జరిగింది?**
1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
3) బెంగళూరు 4) చెన్నై

5. **2025-26 సంవత్సరానికి ప్రభుత్వ వ్యయంలో అత్యధిక కేటాయింపులు పొందిన వర్గాలు ఏవి?**
1) సెంట్రల్ సెక్టార్ స్కీమ్
2) ఇంటరెస్ట్ పేమెంట్
3) డిఫెన్స్
4) స్టేట్స్ షేర్ ఆఫ్ ట్యాక్సెస్ అండ్ డ్యూటీస్

6. **2024 సంవత్సరానికి యూఎస్ జీబీసీకి సంబంధించి ఎల్ఈఈడీ బిల్డింగ్ సర్టిఫికేషన్ జాబితాలో భారత్ ఏ ర్యాంక్ సాధించింది?**
1) 1 2) 2 3) 3 4) 4

7. **38వ జాతీయ క్రీడల్లో పురుషుల రికర్వ్ ఈవెంట్‌లో బంగారు పతకం గెలుచుకున్నవారు?**
1) తరుణ్‌దీప్ రాయ్
2) జ్యూయల్ సర్కార్
3) ఇందిరా చంద్
4) ప్రవీణ్ జాదవ్

8. **తన ప్రొఫెషనల్ కెరీర్‌లో 500 గోల్స్‌ను సాకారం చేసుకున్న అతిపిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించిన ఫుట్‌బాల్ ఆటగాడు?**
1) వినిసియస్ జూనియర్
2) లియోనల్ మెస్సీ
3) క్రిస్టియానో రొనాల్డో
4) కైలియన్ ఎంబపే

9. **థాయ్‌లాండ్‌కు చెందిన మనంచయా సవాంగ్ కేవ్‌ను ఓడించి డబ్ల్యూటీఏ 125 టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?**
1) Jule Niemeier
2) Kamilla Rakhimova
3) Jil Teichmann
4) Amanda Anisimova

10. **మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామాను గవర్నర్ అజయ్‌కుమార్ భల్లాకు సమర్పించిన వ్యక్తి ఎవరు?**
1) మోహన్ యాదవ్
2) భజన్‌లాల్ శర్మ
3) నాయబ్‌సింగ్ సైని
4) బీరేన్ సింగ్

11. **ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎవరు గెలిచారు?**
1) పర్వేశ్ వర్మ
2) రాజ కరణ్ ఖత్రి
3) మనోజ్‌కుమార్ షోకీన్
4) కర్ణయిల్ సింగ్

12. **2026, మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజం నిర్మూలిస్తామని ప్రకటించిన కేంద్రమంత్రి ఎవరు?**
1) రాజ్‌నాథ్ సింగ్
2) అశ్విని వైష్ణవ్
3) జ్యోతిరాదిత్య సింధియా
4) అమిత్ షా

13. **ఇండియా-అరబ్ విశ్వవిద్యాలయాల అధ్యక్షుల మొదటి సమావేశం ఎక్కడ జరిగింది?**
1) కైరో 2) రియాద్
3) దుబాయ్ 4) న్యూఢిల్లీ

14. **38వ జాతీయ క్రీడల్లో పురుషుల కబడ్డీ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్న రాష్ట్రం?**
1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
3) తెలంగాణ 4) హర్యానా

15. **భారత నావికాదళ జలాంతర్గామి నౌకాదళ కార్యాచరణ సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో క్లబ్-ఎస్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేయడానికి భారత్ ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?**
1) యూఎస్ఏ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) ఇంగ్లండ్

16. **అవినీతిని, అక్రెడిటేషన్ ప్రక్రియను నిర్మూలించడానికి నిర్ణయాత్మక చర్యగా కళాశాలల భౌతిక తనిఖీలను వెంటనే నిలిపివేస్తున్నట్లు ఏ సంస్థ ప్రకటించింది?**
1) నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్
2) నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్
3) నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్
4) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్

17. **దశావతారం అనేది ఏ భారతీయ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ జానపద నాటక రూపం?**
1) ఉత్తరప్రదేశ్, బీహార్
2) బీహార్, గోవా
3) తెలంగాణ, ఏపీ
4) మహారాష్ట్ర, గోవా

18. **పాంగ్ డ్యామ్ సరస్సు వన్యప్రాణుల అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?**
1) హిమాచల్ ప్రదేశ్
2) ఉత్తర ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
4) అరుణాచల్ ప్రదేశ్

19. **జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ పదవీ కాలాన్ని మూడు సంవత్సరాల పాటు పొడిగించడానికి కేంద్రం మంత్రి ఆమోదం తెలిపింది. జాతీయ సఫాయి కర్మచారి కమిషన్‌ను మొదట ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?**
1) 1994 2) 1999
3) 1990 4) 2000

20. **స్వాలంబిని కార్యక్రమాన్ని ఏ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది?**
1) నైపుణ్యాభివృద్ధి, శాఖ
2) మహిళా, బాలల అభివృద్ధి శాఖ
3) ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ
4) అటవీ, వాతావరణ శాఖ

సమాధానాలు

1. 1	2. 1	3. 2	4. 2
5. 4	6. 3	7. 2	8. 4
9. 3	10. 4	11. 1	12. 4
13. 4	14. 1	15. 2	16. 2
17. 4	18. 1	19. 1	20. 1

1. **అమెరికా అంతరిక్ష దిగ్గజం బోయింగ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్‌ల జాయింట్ వెంచర్ అయిన టాటా బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్, ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్ కోసం 300వ ఫ్యూలేజ్‌ను డెలివరీ చేసింది. వీటిని ఎక్కడ తయారు చేశారు?**
1) హైదరాబాద్ 2) బెంగళూరు
3) న్యూఢిల్లీ 4) ముంబయి

2. **ఏరో ఇండియా 2025 ఎయిర్ షో కార్యక్రమంలో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని మరింత పెంచుకోవడానికి ప్రత్యేక సెల్‌ను ప్రకటించిన దేశం?**
1) ఫ్రాన్స్ 2) యూకే
3) యూఎస్ఏ 4) రష్యా

3. **దేశంలోని ఐదో తరం ఫైటర్ జెట్ మొదటి నమూనా, అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ 2026 చివరి నాటికి విడుదల కానుంది. ఈ విమానాన్ని ఏ సంస్థ అభివృద్ధి చేస్తుంది?**
1) డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
2) ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ
3) ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్
4) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్

4. **ఏ ఏఐ సమ్మిట్‌కు ప్రధాని మోదీ సహ అధ్యక్షత వహిస్తాడు?**
1) పారిస్ 2) బెర్లిన్
3) కైరో 4) దోహా

5. **యునాని దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో రాష్ట్రపతి అంతర్జాతీయ సమగ్ర ఆరోగ్య పరిష్కారాల సదస్సును ప్రారంభించనున్నారు. ఏటా యునాని దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకొంటారు?**
1) ఫిబ్రవరి 11 2) ఫిబ్రవరి 12
3) జూన్ 21 4) సెప్టెంబర్ 24

6. **పెట్టుబడి ప్రక్రియను ఇబ్బంది లేకుండా పరిపాలనా, విధానపరమైన జాప్యాలు లేకుండా చేయడానికి ఏ రాష్ట్ర ప్రభుత్వం మైత్రి 2.0 పోర్టల్‌ను ప్రారంభించింది?**
1) గుజరాత్ 2) పంజాబ్
3) హర్యానా 4) మహారాష్ట్ర

7. **రియల్ మాడ్రిడ్‌కు చెందిన మార్సెలో 36 సంవత్సరాల వయస్సులో రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో మార్సెలో ఏ దేశానికి ప్రాతినిధ్యం వహించాడు?**
1) అర్జెంటీనా 2) స్పెయిన్
3) పోర్చుగల్ 4) బ్రెజిల్

8. **చెల్లింపు భద్రతను పెంచడం కోసం bank.in, fin.in డొమైన్‌లను ప్రవేశపెట్టిన బ్యాంక్ ఏది?**
1) ఆర్బీఐ 2) ఎస్బీఐ
3) బ్యాంక్ ఆఫ్ బరోడా
4) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

9. **నోయిడాలో జరిగిన 32వ ఇండియన్ ఆర్ట్ హిస్టరీ కాంగ్రెస్ సెషన్‌ను ఎవరు ప్రారంభించారు? (కళ, సంస్కృతిలో భారతీయ ఇతిహాసాలను అంచించడం దీని ఇతివృత్తం)**
1) గజేంద్ర సింగ్ షెకావత్
2) రావు ఇంద్రజిత్ సింగ్
3) అర్జున్ రామ్ మేఘవాల్
4) అశోక్ గెహ్లోత్

10. **2022-23 నుంచి 2025-26 వరకు స్కిల్ ఇండియా కార్యక్రమం కోసం కేంద్రం ఎన్ని కోట్ల రూపాయలను ఆమోదించింది?**
1) రూ.6000 కోట్లు
2) రూ.7500 కోట్లు
3) రూ.8000 కోట్లు
4) రూ.8800 కోట్లు

11. **ఏ బాలీవుడ్ నటుడి ఏఐ అవతార్‌ను ఏర్పాటు చేయడానికి ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఇకాన్జ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది?**
1) హేమామాలిని 2) షారుఖ్ ఖాన్
3) రజనీకాంత్
4) అమితాబ్ బచ్చన్

12. **ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఫిబ్రవరి 10ని ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవంగా ఏ సంవత్సరంలో ప్రకటించింది?**
1) 2019 2) 2005
3) 2018 4) 2015

13. **గోల్డెన్ పీకాక్ అవార్డును ఏ సంస్థకు ప్రదానం చేశారు?**
1) NTPC limited
2) GAIL India Limited
3) Coal India 4) BHEL

సమాధానాలు

1. 1	2. 2	3. 1	4. 1
5. 1	6. 4	7. 4	8. 1
9. 1	10. 4	11. 4	12. 1
13. 3			

1. **ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా ఎన్ని రాష్ట్రాల్లో లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కోసం జాతీయ ప్రజా ఔషధ పంపిణీ ప్రచారాన్ని ప్రారంభించారు?**
1) 12 2) 15 3) 13 4) 10

2. **నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ 2025, ఫిబ్రవరి 12న 37వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సంస్థ దేనితో సంబంధం కలిగి ఉంది?**
1) Plant Protection and Integrated Pest Management
2) Infrastructure development
3) To facilitate irrigation solutions
4) Uplifting of the rural areas

3. **14వ ఆసియా మత్స్య, ఆక్వా కల్చర్ ఫోరమ్ ఫిబ్రవరి 12-14 వరకు 'ఆసియా పసిఫిక్‌లో నీలిరంగు వృద్ధిని పచ్చదనం చేయడం' అనే థీమ్‌తో ఏ నగరంలో జరిగింది?**
1) చెన్నై 2) ముంబయి
3) న్యూఢిల్లీ 4) అహ్మదాబాద్

4. **2025లో జరిగిన ప్రపంచ ప్రభుత్వ శిఖరాగ్ర సమావేశంలో 'XDG 2045' మంత్రివర్గ రౌండ్ టేబుల్ సమావేశం ఎక్కడ జరిగింది?**
1) దుబాయ్ 2) అబుదాబి
3) లండన్ 4) ఇస్తాంబుల్

5. **ఎర్ర బియ్యం, నల్ల బియ్యం, కలనామాక్ బియ్యం వంటి జీఐ గుర్తింపు పొందిన బియ్యం రకాలను ఎగుమతి చేయడానికి నూతన హార్మోనైజ్డ్ సిస్టమ్ కోడ్‌లను ప్రవేశపెట్టిన దేశం ఏది?**
1) రష్యా 2) ఇండియా
3) పాకిస్థాన్ 4) చైనా

6. **2025, ఫిబ్రవరి 24న ప్రపంచంలో అతిపెద్ద ఝుమర్ నృత్యాన్ని ఏ రాష్ట్రం నిర్వహిస్తుంది?**
1) పశ్చిమబెంగాల్ 2) అసోం
3) త్రిపుర 4) మణిపూర్

7. **పీర్ పంజల్ శీతాకాల ఉత్సవం ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?**
1) పంజాబ్ 2) రాజస్థాన్
3) హర్యానా 4) జమ్మూ కశ్మీర్

సమాధానాలు

1. 3	2.